
అమ్మకోసం



" మాతృదినోత్సవం" (మదర్స్ డే ) కవితలు

@@@@@@@@@@@

ప్రతి సంవత్సరం మే నెలలో రెండో ఆదివారం నాడు మన భారతదేశంలో " మాతృదినోత్సవం" (మదర్స్ డే ) పాటించబడుతోంది. అది ఈ సంవత్సరం 10-5-2020 ఆదివారం నాడు పాటించబడుతుంది. కావున ఆ సందర్భాన్ని పురస్కరించుకుని మన "కలం స్నేహితులు" గ్రూపు సభ్యులందరూ "అమ్మ" గురించి కవితలు గానీ/ పద్యములు గాని రాసి ఈ గ్రూపులో పెట్టమని కోరడం జరిగింది.

మాతృదినోత్సవం (10-5-2020 మేనెల రెండోఆదివారం) సందర్భంగా "అమ్మ" పైకవితలను 17-5-2020 లోగా ఈ గ్రూపులో పెట్టమని 8-5-2020 నాడు మెసేజ్ పెట్టడంజరిగింది. చివరితేది ని 25-5-2020 మరియు 28-5-2020 వరకు అని రెండుసార్లు పొడిగించడం జరిగింది. ఇంతవరకు 21 మంది కవులు అమ్మ పై తమ కవితలు పంపారు . మేము ముందే తెలియజేసినట్టు వాటిని పిడియఫ్ బుక్ గా తయారుచేసి గ్రూపుల్లో పెట్టడం జరుగుతున్నది. ఇది మొదటి పార్టుగా భావించగలరు. తమకవితలను పంపించిన కవులజాబితా..

1) కవి కుదమ తిరుమలరావు

2) కవి ఆర్ వాసుదేవరావు

3) కవి సదాశివుని లక్ష్మణరావు.

4) కవి శేఖరమంత్రి ప్రభాకర్

5) కవి పి సింహాచలం(లయన్ శివాజీపట్నాయక్ )

6) కవి ఉమామహేశ్వరరావు.

7) కవి కె మహేశ్వరరావు

8) కవి వాడాడ చంద్రశేఖరరావు.

9) కవి బాసంగి సురేష్

10) కవి బో గెల. ఉమా మహేశ్వరరావు

11) కవి పోలుమహంతి రాజశేఖర్

12) కవి కుప్పిలి వెంకటరాజారావు.

13) కవి సదాశివుని రవి కుమార్

14) కవి శ్రీనివాస రావు పోలు మ హం తి

15)కొర్లాం సనత్ కుమార్

16) కవి కరకవలస గౌరీప్రసాద్

17) ఏ వి ఆర్ యమ్ డి రాజాపట్నాయక్ (దిలీప్ )

18) కవయిత్రి బూరవిల్లి రాధికారాణి

19) కవి అరసాడ సూర్యనారాయణరావు

20) కవి G L M R పట్నాయక్

21) కవి రఘుపాత్రుని శ్రీనివాసరావు

ఈ బుక్ లోని బ్లాక్ అండ్ వైట్ బొమ్మను శ్రీ డబ్బీరు ధర్మారావుగారు వేసి పంపించారు.వారికి ధన్యవాదాలు.

డాక్టర్ డబ్బీరు గోవిందరావుగారు, శ్రీ బలివాడసత్యారావుగారు, శ్రీ కరకవలస గౌరీప్రసాద్ గారు, శ్రీ బలివాడ హరిబాబుగార్లకు నా ప్రత్యేక కృతజ్ఞతలు.

కలం స్నేహితులు అడ్మిన్ల బృందానికి మా కృతజ్ఞతలు.

సంపాదకులు.

సదాశివుని లక్ష్మణరావు వైజాగు

తేది 28-5-2020

1)కవిపేరు కుదమ తిరుమలరావు,

2) ఊరు:- రాజాం

3) ఫోన్ నెంబరు:- 9505665748.

4) కవిత వ్రాసినతేదీ:- 4.4.2020.

5) ఇదివరకు ప్రచురింపబడినచో ఆవివరం:- అల అను పత్రికలో ప్రచురణార్ధం ఇంకా వారివద్ద పరిశీలనలో ఉన్నది.

6) కవితా శీర్షిక:- అతిరథ మహారథి

"అతిరథ మహారథి"

@@@@@@@@

సృష్టికర్త బ్రహ్మ, నిత్య కార్యకర్త అమ్మ
జన్మకే సార్థకతనిచ్చు అమ్మ- మరోబ్రహ్మ
జీవనశైలికి మార్గదర్శి ఈ గురుబ్రహ్మ
జీవితాన ప్రతి భాష్యానికీ ఆమె, తోడుండే భాష్పాల కంటిచెమ్మ

ఒడిలో బిడ్డకు కథల నేర్పరి
అడుగడుగునా నీతిసుధల ఝరి
నిత్యం నీవెంటే ఆమె మ్రోగించే జయభేరి
ఓర్పుతో దిద్దించు బ్రతుకు ఓనమాల దారి

త్యాగాల నిర్వచనం, అమ్మ స్మృతుల బడి
ఆమె పాలనా దక్షతే .గుణపాఠాల ఒరవడి
మంచిని ప్రబోధించే మమతానురాగాల గుడి
జన్మ జన్మల గుండె చప్పుడే, అమ్మ అనే సవ్వడి

శ్వాసకు సారథి, ధ్యాసకు వారధి
విధి విధానాల నిక్షిప్త నిధి
అమ్మ అనే పెన్నిధి అసలైన దైవసన్నిధి
అవనికి అమ్మయే అతిరథ మహారథి.

@@@

1)కవిపేరు రావిపల్లి వాసుదేవరావు

2) ఊరు:- పార్వతీపురం

3) ఫోన్ నెంబరు:- 9441713136.

4) కవిత వ్రాసినతేదీ:- 9.5.2020

5) ఇదివరకు ప్రచురింపబడినచో ఆవివరం:- ఇంతకుముందు ఎందులోనూ ప్రచురించబడలేదు

6) కవితా శీర్షిక:- బాలగేయం పేరు :అమ్మ

బాలగేయం పేరు :అమ్మ

@@@@@@@@@

చక్కదనాల మా అమ్మా
తెల్లవారినే లేచింది
అక్కున నన్ను చేర్చుకొని
ముద్దు మురిపెం తీర్చింది

అక్షరజ్ఞానం కలిగించి
భాషకు పునాది వేసింది
మాట మంతి నేర్పించి
మంచితనాన్ని పెంచింది

ఎన్నో కథలను నేర్పించి
నీతి నియమం తెలిపింది
చక్కని బుద్ధులు తనుచెప్పి
చుక్కనివలె నిలిచింది

బడికి నన్ను పంపించింది
ఉత్తమమార్గం చూపింది
గుడికి నన్ను పంపించింది
దైవభక్తినే పెంచింది

వీరుల చరితలను తెలిపి
త్యాగం అంటే నేర్పింది
పురాణ గాధలు చదివించి
ధర్మమార్గము తెలిపింది

తనకంటూ లేకపోయినా
నాకై అన్నీ సమకూర్చి
లోటు అన్నదీ లేకుండా
అన్నీ తానై పెంచింది

నాకొక మార్గం చూపించి
నన్నొక మనిషిగా తీర్చి
తను కొవ్విత్తిగా కరిగి
నాలో వెలుగును నింపింది

@@@@@

1)కవిపేరు సదాశివుని లక్ష్మణరావు

2) ఊరు:- వైజాగు

3) ఫోన్ నెంబరు:- 9247783307

4) కవిత వ్రాసినతేదీ:- 10-5-2020

5) ఇదివరకు ప్రచురింపబడినచో ఆవివరం:- ఇంతకుముందు ఎందులోనూ ప్రచురించబడలేదు

6) కవితా శీర్షిక:- స్వర్గాన్ని ఎపుడూ వదలకు!

స్వర్గాన్ని ఎపుడూ వదలకు!

@@@@@@

నరకమనేది

ఎక్కడుందో

నాకు సరిగా

తెలియదు.

కానీ

స్వర్గమనేది

ఎక్కడఉందో

కచ్చితంగా

తెలుసు.

అది అమ్మ యొక్క

పవిత్రమైన

పాదాల దగ్గరే.

నీ జీవితంలో

స్వర్గంలో

ఎన్నాళ్ళు

ఉంటావో అనేది

నీ చేతుల్లోనే ఉంది.

అమ్మ

నిన్నొదిలి

వెళ్ళిపోయేదాకా

ఆమె పాదాలు

వదలకు మరి.

@@@@

1)కవిపేరు  శేఖరమంత్రి ప్రభాకర్

2) ఊరు:- Pune (Maharastra)

3) ఫోన్ నెంబరు:- 9885874474

4) కవిత వ్రాసినతేదీ:- 16-5-2020

5) ఇదివరకు ప్రచురింపబడినచో ఆవివరం:- ఇంతకుముందు ఎందులోనూ ప్రచురించబడలేదు

6) కవితా శీర్షిక:- అమ్మ అమృత హస్తం

## అమ్మ అమృత హస్తం

@@@@@@@

అదొక అమృతమయమైన అవ్యక్తానందానుభూతి
అదొక ప్రేమానురాగ బంధాల పవిత్ర మహాతీ నినదం
అదొక అనంతమైన అద్భుత ప్రేమ సాగరం
అదొక కరుణాంతరంగ కమనీయ హృదయ గీతం

అదొక ఆనందపుటంచుల ప్రేమ తరంగాల ఆవలితీరం
ప్రతి ప్రాణి గుండెగుడిలో స్పందించే అనుస్పందనలు
ప్రతిక్షణం విశ్వమంతా నిండి వుండే మమతా సుగంధం
ప్రతిజీవి జీవితాంతం గుర్తుంచుకొనే దివ్య  రూపం

ప్రతివొక్కరిలో మమేకమై దారిచూపే జీవన  దిక్సూచి
అదే మనందరికీ వరంగా లభించిన అమ్మ అనే అమృతహస్తం
అమ్మదనంలోని కమ్మదనం హాయిగా అనుభవించే బిడ్డకు తెలుసు
అమ్మదనపు అనురాగం ఎన్ని జన్మలెత్తినా తీర్చలేనిది

అమ్మదనపు ఆప్యాయత ఎటువంటి కొలతలకు లొంగనిది
అమ్మదనపు త్యాగం జీవి జీవికీ దేవుడిచ్చిన వరం
సృష్టికే ఒక అర్థం,అందం, అవ్యక్తానందం తెచ్చింది అమ్మ

అమ్మతనపు కాకి తన గూడు  కోయిలమ్మ గుడ్లను సాకే ప్రసూతికేంద్రం
నోటితో సేకరించి అప్యాయతలు రంగరించి బిడ్డలకు తినిపించే పక్షి తల్లి
మర్కట కిశోర , మార్జాల కిశోర న్యాయములే అమ్మతనానికి ఆనవాలు

బిడ్డకు పాలిచ్చి తన్మయమందే పవిత్ర గోమతా అమ్మే
కన్నబిడ్డకు పాలిచ్చి మురిసి పరవశించే అమ్మ కూడా అమ్మే
ప్రకృతిమాత ప్రసాదంగా ప్రతిజీవి అనుభవించేదీ అమ్మదనమే
అందరి బాగు చూడడానికి తీరికలేని దేవుడు సృష్టించాడు అమ్మను
అన్నిలోకాలను ప్రేమమయం చేసేందుకు అవతరించింది అమ్మ

పరమపద సోపానంలో జీవనగమ్యాలను సాధించడం నేర్పింది అమ్మే
ప్రతికూలతలను  అధిగమించి విజయపథం సాగేందుకు కారణం అమ్మయే
ప్రతిబిడ్డనూ తిన్నావా అని అడిగే అమ్మ ఆకలిని  గమనించని కృతఘ్నులం
చిక్కిపోయావురా కన్నా అని ప్రేమతో నిమిరే అమ్మ చిక్కి శల్యమైనా ఆలోచించం

స్వార్థపు మాయ కమ్మి అమ్మను నిరాదరణ చేసినా మన మంచే కోరుతుంది అమ్మ
అమ్మా ! నీవులేని బ్రతుకే లేదు , నీలోనే ప్రకృతిలోని జీవులంతా మమేకం
అమ్మ అనే అమృతమూర్తి మననందరికి లభించిన  అనురాగాల పెన్నిధి, తరగని నిధి

@@@@@

1)కవిపేరు :పి.సింహాచలం కలం పేరు :లయన్ శివాజీ పట్నాయక్

2) ఊరు:- విశాఖపట్నం

3) ఫోన్ నెంబరు:- 7995681836

4) కవిత వ్రాసినతేదీ:- 10-5-2020

5) ఇదివరకు ప్రచురింపబడినచో ఆవివరం:- ఇంతకుముందు ఎందులోనూ ప్రచురించబడలేదు

6) కవితా శీర్షిక:- మాతృ మూర్తి

## మాతృ మూర్తి

@@@@@

నిత్య దైవం అమ్మ
అనుబంధ బాంధవ్యం తో
అనురాగ మమతలతో
అపురూప ఆదరణ తో
ఆశాజ్యోతి లో అనురాగ దేవత!
ప్రేమాభిమానాలతో
ఆప్యాయత ల సాగరం లో
అద్భుత వాత్సల్య సుమగంధం-

అమ్మ మనసు మకరందం
స్పర్శ అనుబంధ బాంధవ్యం
అందుకే-నీరాజన మందు
కుంటున్న నిత్య దేవత!
అమ్మ అభిమానం
అంతు చిక్కని కొలమానం
అమ్మ మమకారం
అఖండ విజయపతాకం
అమ్మ సాకారం
ఇంపైన సంతృప్తి కరం
అమ్మ ప్రేమ
అపురూప శీతల చందనం
అమ్మ అనుబంధం
అందరికీ దొరకని భాగ్యం

అమ్మ ఆలన పాలన
అమోఘం
అమ్మ శుశ్రూష లు
అనిర్వచనీయం
అమ్మ ఆరాటం
అమ్మ నిత్య పాలనం
అమ్మ శ్రామికం
దినసరి కృత్యం

అమ్మ స్పూర్తి
ఆధ్యంతపు కీర్తి
అమ్మ ఆశీర్వాదం
ప్రత్యేక వరప్రసాదం
అమ్మ ఆశయం
నిరంతర ప్రక్రియం

అమ్మ త్యాగ మయం
నిండైన సాగర సంగమం
అమ్మ మానవత్వం
ప్రత్యేక కల్పవృక్షం

అందుకే....
జన జీవన స్రవంతి లో
జనయిత్రి తొలి దైవం
నిత్య నీరాజనాలందు
కుంటున్న వైనం

ప్రప్రథమం గా
తొలి దైవం గా
సంస్కరించాలి
మాతృమూర్తిని.

@@@@@

1)కవిపేరు V.UMAMAHESWAR RAO

2) ఊరు:- KHARAGPUR (West BENGAL)

3) ఫోన్ నెంబరు:- 9434944242

4) కవిత వ్రాసినతేదీ:- 20-5-2020

5) ఇదివరకు ప్రచురింపబడినచో ఆవివరం:- Not published earlier.

6) కవితా శీర్షిక:- అమ్మ అనురాగం

## అమ్మ అనురాగం

@@@@@

అమ్మ అంటే రాతి బొమ్మ కాదురా!
అమ్మ అంటే ఒక మమకారం!
అమ్మ అంటే ఒక ఆత్మీయత !
అమ్మ అంటే ఒక అనుబంధం!
అమ్మ అంటే ఒక ఆలయం!
అమ్మ అంటే ఒక అనురాగ దేవత!
అమ్మ అంటే ఒక కమ్మని మాట!
అమ్మ అంటే త్యాగానికి ప్రతిరూపం!
మనకు జన్మనిచ్చేది అమ్మ !
లోకాన్ని చూపించేది అమ్మ !
తాను పస్తులుండి మన కడుపునింపేది అమ్మ!
మన కోసం ఎన్నో నిద్ర లేని రాత్రులు గడిపేది అమ్మ !
మన ఆనందమే తన ఆనందం!
అమ్మ అంటే ఒక భరోసా !
అమ్మ అంటే ఒక తోడు!
అమ్మ అంటే ఒక నీడ!
మనకు తొలి గురువు అమ్మ!
అమ్మ అంటే అనురాగ దేవత !
భర్త ఇంటి కొస్తే భార్య తడిమేది జేబులు!
నా భర్త ఎంత డబ్బు ఈ రోజు సంపాదించాడని!
కానీ తల్లి కొడుకు కడుపు తడుముతుంది!
నా కొడుకు ఆకలితో ఉన్నాడేమో అని!
అమ్మ అంటే ఒక ఆదర్శం!
నా కొడుకు ఎప్పుడొస్తాడా అని ఎదురు చూసేది అమ్మ!
నా కోసం ఏమిటి తెస్తాడా అని ఎదురు చూచేది భార్య!
ఈ రోజు ఎందరో అమ్మలు ఆశ్రమాల పాలవుతున్నారు!
దిక్కుతోచని దుస్థితిలో ఉంటున్నారు!
అమ్మ భాద్యత గాక ఒక బరువుగా మారింది!
ఏమిటీ వికృత సంప్రదాయం!
జన్మ జన్మలకు తీర్చలేనిది అమ్మ ఋణం!
ఈ కుసంప్రదాయానికి చరమ గీతం పాడాల్సిందే.

@@@@@

1)కవిపేరు K.Maheswara Rao   కలం పేరు: ఉషామహేష్

2) ఊరు:- Srikakulam

3) ఫోన్ నెంబరు:- 9951472906

4) కవిత వ్రాసినతేదీ:-  20-05-2020

5) ఇదివరకు ప్రచురింపబడినచో ఆవివరం:- ఇంతకుముందు ఎందులోనూ ప్రచురించబడలేదు

6) కవితా శీర్షిక:- అమ్మ మనసు

## అమ్మ మనసు

@@@@@@

ప్రకృతి మాత అమ్మ
నవ రత్నాల మూట అమ్మ
అమ్మంటే ఒక స్ఫూర్తి
అమ్మ లాలన ఒక ఆర్తి
అమ్మ ప్రేమ తేనె లూరిన తేనె పనస
అమ్మ జోల గంధర్వుల పదనిస
తొలి గురువు అమ్మ
తొలి మాట అమ్మ
ఆరాధనైన ఆవేదనైన అనురాగ మైన  ఆందోళనైన
అమ్మ కనులలో కనిపించేవి కన్నీటి ధారలే
అమ్మ మనసులో ఉండేది వేయి రేకుల కుసుమాలే
దేవుడినైన పుట్టించేది అమ్మ ఒక్కటే
అంగడిలో దొరకని వస్తువు అమ్మ ఒక్కటే
అమ్మ దీవెనలో ఉండేది మధుర సుమ పరిమళ గ్రంథాలే
వీరులుగా చేసేది అమ్మ
పూలబాట వేసేది అమ్మ
రాజుని చేసేది అమ్మ
రైతు ని చేసేది అమ్మ
సైనికునిగా చేసేది అమ్మ
చివరకు అమ్మ కూడా వీర మాతే.....
అమ్మలగన్నయమ్మలకు శత కోటి వందనాలు....

@@@@@

1) కవి పేరు : వాడాడ చంద్రశేఖర రావు

2) ఊరు:- శ్రీహరిపురం, విశాఖపట్నం

3) ఫోన్ నెంబరు:- 9618145957

4) కవిత వ్రాసినతేదీ:- 10.05.2020

5) ఇదివరకు ప్రచురింపబడినచో ఆవివరం:- ఇంతకుముందు ఎందులోనూ ప్రచురించబడలేదు

6) కవితా శీర్షిక:- అమ్మ ప్రేమ

## అమ్మ ప్రేమ

@@@@@@

అమ్మ ప్రేమ తెలియని వారెవరురా..
ఈ జగమంతా నిండివుంది అమ్మరా..
ప్రేమ కి ప్రతి రూపమే అమ్మ రా..
అమ్మ లేకుంటే ఈ సృష్టే లేదురా..

నవ మాసాలు మోసేది అమ్మ రా..
మనకు జన్మనిచ్చి మురిసేది అమ్మరా..
అమ్మకి మించినది ఏది లేదురా..
జన్మ జన్మలకు అమ్మే కావాలిరా..

అమ్మంటే ఆరాటం ప్రతి జీవికిరా..
అమ్మ పొత్తిల్లలో పెట్టుకొని మురిసిపోద్ది రా..
ఎన్ని నొప్పులైనా నిన్ను చూసి మర్చిపోద్ది రా..
బోసి నవ్వులలో నిన్ను చూసి పొంగిపోద్ది రా..

ముద్దూ, మురిపాలను పంచుతుంది రా..
కంటిరెప్పలాగ నిన్ను కాపాడుతుంది రా..
అనుక్షణం ఆరాటం అమ్మ పడే భాధ రా..
మన కోసం తన జన్మను అంకితమే చేసేనురా..

ఆకలిని తెలుసుకునేది అమ్మ రా..
బిడ్డ అడగకనే పాలిచ్చేది అమ్మ రా..
ఆలనా పాలన చూసేది అమ్మ రా..
ఆటా పాటా  నేర్పేది అమ్మ  రా..

అందరికి ఆది గురువు అమ్మ  రా..
యుగయుగాల చరిత్రకు ఆధారం అమ్మ రా..
తనువెల్ల అర్పించే త్యాగమూర్తి అమ్మ రా..
అమ్మే లేకుంటే మనకి జన్మే ఇక లేదురా.

@@@@@

1)కవిపేరు బాసంగిసురేష్

2) ఊరు:- హైదరాబాద్

3) ఫోన్ నెంబరు:- 9440513634 / 9110396737

4) కవిత వ్రాసినతేదీ:- 21-5-2020

5) ఇదివరకు ప్రచురింపబడినచో ఆవివరం:- స్వీయరచన. ఇదివరకుప్రచురణకాలేదు

6) కవితా శీర్షిక:- అమ్మ

అమ్మ..

@@@@@

కనిపెంచేప్రాణం .. అమ్మ
కనిపించేదైవం ..అమ్మ

కడుపులోబిడ్డపడినపుడేకష్టాలుమొదలు
ఎన్నోనియమాలుమరెన్నోనిబంధనలు
అన్నిటినిఆచరించిలోపలున్నజీవానికి
ఎదుగుదలనుఅందించేదేఅమ్మ

పెరుగుతున్నపిండం బరువై
చలనంతోచేసేచేష్టలు
ఉక్కిరిబిక్కిరిచేస్తున్నా
ఆనందంగాఅనుభవించి
నెలలునిండేదాకామోసేదేఅమ్మ

తనుతల్లినికావాలనేఆశతో
తనబిడ్డకు లోకం చూపాలనేఆరాటంతో
ప్రాణాలనుఅడ్డంపెట్టి
ప్రసవవేదనననుభవించి
జన్మనిచ్చేదే, అమ్మ

పెరుగుతున్నపసిపాపల
ఆలనాపాలనలో
నిత్యంతలమునకలై
తనఆరోగ్యాన్నిలెక్కచేయని
నిస్వార్థమే , అమ్మ

ఎదిగినపిల్లలు
రెక్కలొచ్చిఎగిరిపోత
ఏరోజైనతిరిగొస్తారని
ప్రతిరోజూఎదురుచూసే
గొప్పమనసే, అమ్మ

నీ ఋణం తీర్చేందుకు చాలదు
ఈజన్మ.అమ్మా..
మళ్ళీజన్మంటే నేనే నీకు
అమ్మగాపుడతానమ్మా

@@@@@

1) కవిపేరు  బోగెల. ఉమా మహేశ్వరరావు ( ఉమా కవి)

2) ఊరు:- శ్రీకాకుళం

3) ఫోన్ నెంబరు:- 94913 25714

4) కవిత వ్రాసినతేదీ:-  20-5-2020

5) ఇదివరకు ప్రచురింపబడినచో ఆవివరం:- స్వీయరచన. ఇదివరకుప్రచురణకాలేదు

6) కవితా శీర్షిక:- అమ్మ పలుకే అమృతం

అమ్మ పలుకే అమృతం.

@@@@@@

అమ్మ అను పలుకు అమృతం
కోవెల లేని దైవం అమ్మ
త్యాగశీలి అమ్మ
చల్లని వెన్నెల అమ్మ

అపురూపమైన రూపం అమ్మధి
ఆప్యాయతానురాగాల ను పంచేది అమ్మ
గర్బగుడిలో నవమాసాలు మోసి కొత్తలోకాన్ని చూపించేది అమ్మ
బొమ్మ ను ప్రాణప్రతిష్ట త చేసి అయ్యావు అమ్మ గా

అమృతవర్షిని అమ్మ
ఈ సృష్టి లో అందమైన పదం అమ్మ
తొలిగురువు అమ్మ
అనురాగ పూదోట అమ్మ

సాత్వికురాలు మా నాయనమ్మ సాయమ్మ
గుణవంతురాలు మా అమ్మమ్మ
అమ్మడమ్మ (గుణవతమ్మ)
హిమము కన్నా చల్లని మనసున్న మా అమ్మ హైమవతమ్మ.
ఎన్ని జన్మలెత్తినా మీ ఋణం తీర్చుకోలేమమ్మ.
మీకు వందనాలమ్మ.

@@@@@

1)కవిపేరు : పోలుమహంతి రాజశేఖర్

2) ఊరు:- విశాఖపట్నం

3) ఫోన్ నెంబరు:- 6303102757

4) కవిత వ్రాసినతేదీ:-   22.05.2020

5) ఇదివరకు ప్రచురింపబడినచో ఆవివరం:- స్వీయరచన. ఇదివరకుప్రచురణకాలేదు

6) కవితా శీర్షిక:- అమ్మ ప్రేమ

అమ్మ ప్రేమ

@@@@@

అమ్మ.....
నువు నను కని, నీ ప్రేమాప్యాయతలతో,
నీ అనురాగ గోరు ముద్దలతో
గోరు వెచ్చటి నీ ఒడిన
నను నిధురపుచ్చి
జోల పాటలు పాడిన గొంతు
నీది,నా గెలుపని తెలిసి ,
ఆ తలుపు తెరిచే మొదటి చేయి స్పర్శ నీది..
ఏ యుగమైతేనేం, ఏ మలుపైతేనేం,
నీ చలవ గొప్పదది, నీ చనువకి మించిన
మధుర గీతము మరొకటి రాదు ఎప్పటికి...
ప్రపంచపు చివరంచు వరకు
గొప్ప వింతలు ఎన్నైనా ఉండవచ్చు,
ఆ దైవానికి శక్తున్న వరకు
దీవించు రోజులుండవచ్చు,
కాని ఆ దైవానికి ధైర్యము కూడ నీవే అమ్మ....
నీ చల్లని దీవెన మరి నూరేళ్ళ
మా చిరునవ్వుల దీపమమ్మ........
ఆ దీపం ఎప్పటికి ఆరనిది, నువు మాకు జన్మనిచ్చిన
ఓ దేవతవి, ఆ బహుమతే మాకు బంగారు నిధి..

@@@@@@

1) కవి పేరు: కుప్పిలి వెంకటరాజారావు.

2) ఊరు:- ఆమదాలవలస

3) ఫోన్ నెంబరు:- 9908371688

4) కవిత వ్రాసినతేదీ:- 21-5-2020

5) ఇదివరకు ప్రచురింపబడినచో ఆవివరం:-

6) కవితా శీర్షిక:- కరుణాంతరంగ

**కరుణాంతరంగ**

నవమాసాలు గర్భం లో మోసి
అణువణువునా అనురాగం పంచి,పద రేణువులనే
ఎదవేణువుగా ఎంచి
తప్పటడుగుల బుడత నడతను రెప్పవాల్చక సాకి
ఆటబొమ్మలు,పాటతేనెలు
తనివి తీరగ నేర్పి,
నింగి రాజును నేల దింపి,
పగటి ప్రభువుకు వినతి పంపి,
తారకలనే తాయిలమిచ్చి,
ఒడినే బడిగా మలచి,
ఒంటి రక్తం చంటి తనమై,
కంటి పాపయె కన్నగుణమై,
హాయి పలుకుల అక్షరాలే
తీపి చినుకుల లక్షలై,
పసిమి ప్రాయం పొద్దు దాటి,
యుక్త వయసు కు చేరితే,
సేదతీరిన బాధలన్నీ
బిడ్డ మమకారానికై నిరీక్షిస్తే,
ఆ నిరీక్షణే అమ్మ...
ఆ నిర్వేదమే అమ్మ....
కరుణారుణ రక్తాన్ని
క్షీర ధారగా మార్చిన
కరుణాంతరంగ.

తాను చచ్చి మరో ప్రాణికి
పుటకనిచ్చిన కైవల్య గంగ.
ప్రేమానురాగాల మహోత్తుంగ
తరంగ.
వాత్సల్య లయల మృదు
మృదంగ....
ఆ భావమే అమ్మ
ఆ నాదమే అమ్మ

@@@@@

1)కవిపేరు సదాశివుని రవి కుమార్

2) ఊరు:- టెక్కలి శ్రీకాకుళం జిల్లా

3) ఫోన్ నెంబరు:- 9703860722

4) కవిత వ్రాసినతేదీ:- 22-05-2020

5) ఇదివరకు ప్రచురింపబడినచో ఆవివరం:-

6) కవితా శీర్షిక:- 'అమ్మ'

'అమ్మ'

@@@@

'అమ్మ' అనే పదం కమ్మనైనది, తీయనైనది !

'అమ్మ' లేని జీవితం భారమైనది, బ్రతకలేనిది !!

'అమ్మ' తోడుంటే దేన్నైనా ఓడలేని, గెలుపు మనది !!!

'అమ్మ' ప్రేమ ఎంతో విలువైనది, కొలతలేనిది !

'అమ్మ' వరం మనకి గొప్పనైనది, వెలకట్టలేనిది !!

'అమ్మ' మనసు సదా కల్మశంలేనిది, స్వచ్ఛమైనది !!!

'అమ్మ' గుణం ఇంకెవరితో పోల్చనిది, పలుచనైనది !

'అమ్మ' ఋణం కోట్లు పెట్టిన కొనలేనిది, తీర్చలేనిది !!

'అమ్మ' ఉంటేనే మన జన్మ మనకు జన్మనిస్తుంది !!!

ఇవన్ని ఉన్న మా అమ్మ నాకెంతో ఇష్టమైనది ప్రియాతి ....... ప్రియమైనది !!!!!

@@@@@

1)కవిపేరు: పోలుమహంతి శ్రీనివాస రావు

2) ఊరు:- Vijayawada

3) ఫోన్ నెంబరు:- 73861 54399

4) కవిత వ్రాసినతేదీ:- 22-05-2020

5) ఇదివరకు ప్రచురింపబడినచో ఆవివరం:-

6) కవితా శీర్షిక:- దైవానికి ప్రతిరూపం అమ్మ

దైవానికి ప్రతిరూపం అమ్మ

@@@@@@@@

దైవానికి ప్రతిరూపం అమ్మ
జన్మ నిచ్చిన దేవత అమ్మ
తొలి గురువు అమ్మ
ప్రేమకు ప్రతి రూపం అమ్మ
నీ ప్రతి విజయానికి ప్రేరణ అమ్మ
నీ భవిత ను కోరేది అమ్మ
మనకు దెబ్బ తగిలితే పలికే పదం
భూమి మీద మనం పలికే తోలి పదం అమ్మ

సృష్టి లో ప్రేమకు పర్యాయ పదం అమ్మ
మనకు భాద కలిగే తనూ భాద పడే ధీ అమ్మ
అన్నీ తనే అయ్యేది అమ్మ
ఋణం తీర్చు కొలే, నిది అమ్మ

మనం తనకి తిరిగి ఇవ్వ గలిగి నది
తనకు భాద కలగకుండా
సంతోషం కలిగించి మనం ఎదిగి తనను గెలిపించి
ఋణం తీర్చు కోవడం తప్ప ఎం చేయగలం

అమ్మ కోసం కానీ అమ్మ కోసం
ఏమి చేసిన సంతోషమే
అమ్మ కోసం ఏమి చేసిన ఆనందమే
చివరిగా అమ్మే అనంతం
అమ్మే ఆనందం అమ్మే సంతోషం

@@@@@

1)కవిపేరు: కొర్లాం సనత్ కుమార్

2) ఊరు:- గాజువాక ,  విశాఖపట్నం

3) ఫోన్ నెంబరు:- 9248412674.

4) కవిత వ్రాసినతేదీ:-  27.05.2020

5) ఇదివరకు ప్రచురింపబడినచో ఆవివరం:-

6) కవితా శీర్షిక:- ‘సారధి...  వారధి...’

‘సారధి...  వారధి...’

@@@@@

ఈ యాంత్రిక జీవితం లో భాగంగా అమ్మలు ఆఫీస్ లకు అంకితమైన వేళ
అల్లారుముద్దుగా పెరగాలసిన బాల్యం ‘క్రష్ లు .... కేర్ టేకర్ల....’ మధ్య నలుగుతున్న వేళ

నలుగు పిండి సంస్కృతి పోయి,  నవీన షాంపూ , సబ్బు లొచ్చిన వేళ
తల్లి పాలకు బదులు, పోత పాలతో కడుపు నింపే వేళ

దొంగాట, బొంగరాలాట, నాలుగు స్తంభాలాట , కోతి కొమ్మచ్చు ఆటలు  మరిచిన వేళ
నిద్ర పుచ్చడానికి బామ్మలు పాడే 'జో అచుత్యానంద ...'  స్వస్తి పలికే వేళ

బామ్మలు లేక బొమ్మలు తో ఊసులాడుతున్న బాల్యానికి మాటలు నేర్పేదెవరు?
సంస్కృతి కి సమాధానం ఎవరు ?

సంసారానికి సారధి...  వారధి... అమ్మ అయితే ....
ఆ క్రమం లో
కొవ్వొత్తిలా కరుగుతూ వచ్చిన వెలుగులు ముందు

ఆమే  మాతృత్వం  ... దాతృత్వం  .... కనిపించదు ఏ ఒక్కరికి

@@@@@

1)కవిపేరు : గౌరిప్రసాద్ ప్రసాద్ కరకవలస...

2) ఊరు:- గాజువాక

3) ఫోన్ నెంబరు:- 94403 26093

4) కవిత వ్రాసినతేదీ:- 28.05.2020

5) ఇదివరకు ప్రచురింపబడినచో ఆవివరం:-

6) కవితా శీర్షిక:- మాతృ మూర్తి

మాతృ మూర్తి

@@@@@

అమ్మ ఒక అనురాగ మూర్తి..
నీవేగదమ్మా నా జీవితానికి స్ఫూర్తి..
నవమాసాలు మోసి కనిపెంచిన నీవు
ఊసులు అనే ఉగ్గుపాలతో మంచిని
మానవత్వాన్ని పంచి ఇంతవాన్ని చేశావు...
మమకారమనే బంధాన్ని తెలియచేశావు..
చిన్నతనపు చిలిపి చేష్టలతో ఇబ్బంది పెట్టినా
కన్న పేగుకదా అని ఊరకున్నావు..
కాలం మారినా, మనుషుల మనస్తత్వాలు మారిన
నీవు సహనంతో ఉన్నావు..
పెరిగి పెద్దయినా కుటుంబ పరిస్థితులు ప్రభావంతో
నిన్ను ఏమన్నా నా బిడ్డే కదాని ఉరుకుంటావు..
నా కోసం నీ బ్రతుకంతా ప్రేమతోనే చూస్తూన్నావు..
ఎన్ని జన్మలు ఎత్తినా నీవే కావాలని అనిపిస్తావు..
అమ్మా నీ ఋణం ఎలా తీర్చుకోనిస్తావు..
ఈ జన్మకు నీకు ఎంతైనా సేవచేయనివ్వు...
మరుజన్మలో నీవు నాకు బిడ్డగా పుట్టి ఋణంతీర్చుకోనివ్వు.

@@@@@

1)కవిపేరు : ఏ వి ఆర్ యమ్ డి రాజా పట్నాయక్ (దిలీప్ )

2) ఊరు:- పాలకొండ

3) ఫోన్ నెంబరు:- 7382413488

4) కవిత వ్రాసినతేదీ:-

5) ఇదివరకు ప్రచురింపబడినచో ఆవివరం:-

6) కవితా శీర్షిక:- మా అమ్మ

# మా అమ్మ

## (మినీ పద్య కవిత)

తే||గ||శ్రీకరమగు అమ్మకు నేను శిశువునైతి
నాకు ముదమార పాలిచ్చి నన్నుపెంచి
రక్తపిండమైయున్న నారూపునెల్ల
మాపి రూపనిచేసె నా మాతృమూర్తి

తే||గ||పక్కతడుపు ప్రాయాన నా పక్కనుండి
పెక్కు సేవలుచేసెనబ్బురముగాను
నా మలినముల తోడను ఆమె మేను
మలిన పరచిన నన్నామె ముద్దుచేసె

తే||గ||క్రొత్త వాడి దంతాలతో కరచి తనకు
గాయపరచిన నన్నామె కాగలించి
ముద్దు దంతాలువచ్చె నా ముద్దుపట్టి-
కని ముదముగన్నయమ్మ నాకిహ ముపరము

తే||గ||బుడిబుడినడకల వయసు పడిన వేళ
చేయిపట్టి నన్ను నడిపించి బడికంపి
వృద్ధి చేసిన అమ్మకు నిద్రలేని
రాత్రులెన్నని చెప్పను రామరామ

తే||గ||నాటిరోజున మాయింట నిజముగాను
తండులములు లేవు, జనని తిరిగి తిరిగి
తెచ్చె పట్టెడోగిరమును, తనకు మాని
నాకు పెట్టి పస్తులుపడెనమ్మనాడు

తే||గ||ఒజ్జగానన్ను కాంక్షించెనమ్మ, దిశ తె-
లియని నాకు దిక్కుగా నిల్చి లచ్చికొరకు
పడని పాట్లెన్నొపడి నాకు పండితునిగ
తీర్చెనమ్మ ఋణంబెట్లు తీర్చగలను

తే||గ||వెతలు నాదరి చేర్చక వెలుగుచూపె-
నమ్మ,చదువుకిబ్బందని నాకుతెలియ
నీక, ఆకటి రోతలెల్ల నాకు చూడ-
నీయని జనని ప్రేమకు నేనె సాక్షి

తే||గ||తెలుగుపండిత పదవినొందిన సువేళ
అమ్మ కన్నుల కాంతులు అంబరాన
చంద్రకిరణాల వెలుగులు ,చదువులమ్మ
గుడికి గురువునైతి జనని కరుణతోడ

తే||గ||అమ్మ ఋణము తీర్చుటకమ్మనడిగి వరము
పొందెదను, మరుజన్మము ప్రాప్తి నొసగి
నీకు నేనమ్మగా పుట్టి నీదు ఋణము
తీర్చు కొందునమ్మ నిజము తనివితీర

తే||గ||బ్రమయోగాని నీ ఋణమెట్లు పరిహరించ
గలను, నాదు భాగ్యమలరగమ్మగాను
మహి దిగిన ముగురమ్మల మూలమూర్తి
వమ్మ! అందుకోమ్మా!నాదు వందనాలు

రచన:
ఏ.వి.ఆర్.ఎమ్.డి.రాజా పట్నాయక్(దిలీప్), తెలుగు పండిట్,
ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, గొట్టిపల్లి, కొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా,
స్వస్థలం: పాలకొండ, చరవాణి: 7382413488

1)కవిపేరు బూరవిల్లి రాధికారాణి

2) ఊరు:- రాజాం

3) ఫోన్ నెంబరు:- 7702498578

4) కవిత వ్రాసినతేదీ:- 20-5-2020

5) ఇదివరకు ప్రచురింపబడినచో ఆవివరం:- స్వీయరచన

6) కవితా శీర్షిక:- కొలమానం లేదమ్మా

## కొలమానం లేదమ్మా!

ఏ శిల్పి నిర్మించని లోకం నీది
నీదొక అద్భుత లోకం
నీ లోకమునకు నీవే రాణివి
నీవు లేని జగతి ఓ అంధకారము
నీ చైతన్యమే జగతి ప్రగతి కిరణాలు
నీ జీవన గమనమే ఓ కళాత్మకం
నీ నడతయే నవ వికాసమునకు సంకేతం
శ్రమకు ఆరాధనము నీవే
ఓర్పుకు సోదరివి నీవే
కృషికి కన్న తల్లివి నీవే
సమస్త కళలకు ఆదిగురువు నీవే
అవని మరువని అమ్మవి
మమతానురాగాలు పంచే - ప్రేమ మూర్తివి
అగ్రతాంబూలాలు అందుకొనే అమృతమూర్తి
నీ త్యాగానికి కొలమానం లేదమ్మా!

---

పేరు: బూరవిల్లి రాధికా రాణి
ఊరు: రాజాం
ఫోన్: 7702498578
తేదీ: 20.5.2020
శీర్షిక: కొలమానం లేదమ్మా
కవిత: స్వీయ రచన.

1)కవిపేరు అరసాడ సూర్యనారాయణ


2) ఊరు:- ఆరిపాక

3) ఫోన్ నెంబరు:- 9885118272

4) కవిత వ్రాసినతేదీ:-

5) ఇదివరకు ప్రచురింపబడినచో ఆవివరం:-

6) కవితా శీర్షిక:- Toli Daivam



తొలి దైవం

అవనిలో అసలైన తొలిదైవం 'అమ్మ'
జాతులు, మతాలు, కులాలు ఎ
న్నున్నా అందరికి ఒక్కటే అమ్మ
నిస్వార్థమైన ప్రేమను అందించగలిగేది
'అమ్మే'
అక్షరక్రమంలోను, అమ్మపదంలోను తొ
లి అక్షరం 'అ'
అంగవికలురైనా, అంధులైనా,
కురూపులైన బిడ్డలనైె,
సమదృష్టితో చూడగలిగేది అమ్మే
భార్య మరణించిన మరునాడే,
మరో భార్యకై వెదికే భర్తలున్న ఈ రో
జుల్లో
భర్త మరణించాక, చిరు ప్రాయంలో
కూడా
తన సుఖాన్ని త్యజించి, పిల్లల కోసమే
బ్రతికేది 'అమ్మే'
సమిష్టి కుటుంబాలు కనుమరుగై,
వ్యష్టి కుటుంబాలు సర్వసామాన్యమై
అమ్మను అవసాన దశలో చూసే బాధ్యతను
పంచుకుంటున్న ఈ రోజుల్లి,
చివర క్షణాల్లో ఆదరించలేక వృద్ధాశ్ర
మాలకు పంపుతూ,
'అమ్మ' పదానికే అర్థం మరిచే రోజులి
వి.

- అరసాడ సూర్యనారాయణరావు, ఆరిపాక

1)కవిపేరు జి యల్ యమ్ ఆర్ పట్నాయక్


2) ఊరు:- విశాఖపట్నం

3) ఫోన్ నెంబరు:- 8985099541

4) కవిత వ్రాసినతేదీ:- 21-5-2020

5) ఇదివరకు ప్రచురింపబడినచో ఆవివరం:-

6) కవితా శీర్షిక:-


అమ్మను గూర్చి కొంత చెబుతాను విను
పాటుతూ పల్లవి ఒరవడి; జీవితానికి అమ్మ దిక్సూచి
నవమాసాలు మోసింది, నవరత్న విశిష్టమైన జన్మనిచ్చింది.. అమ్మ
లాలించింది, పాలుపోసింది; నిద్రాహారాలు మానింది, సేవచేసింది - అమ్మ..
నీ మలమూత్రాలలో తానుమలిగింది - కంటికి రెప్పలా కాపాడింది - అమ్మ.
బువ్వ తినిపించింది అడుగు వేయించింది.... అమ్మ
సుద్దులు, బుద్ధులూ నేర్పింది; చదువుల బడిలో చేర్పించింది.. అమ్మ
నిన్ను మనిషిగా చేసింది! నీకు ఒక గౌరవ స్థానాన్ని ఇచ్చింది. అమ్మ
బాల్యమంతా జోలపాటలు పాడింది....
వయసు పెరిగి మనుమలొచ్చే వరకూ కొసరి కొసరి తినిపించింది
కోట్లు వచ్చినా అమ్మకు కొడుకే ధ్యాస...
బాబు తిన్నావా అమ్మా! బాబు లేచావా అమ్మా!
బాబూ స్నానం చేసిరారా - టిఫిన్ చెయ్యరా, కన్నా
ఆరోగ్యం జాగ్రత్తరా నాన్నా! వేగిరం ఇంటికి వచ్చేయరా.
ఆఫీసు ఆఫీసు అంటూ నీరసించి పోతున్నావేరా కన్నా!
అదే అమ్మప్రేమ -- ఆ ప్రేమ బిడ్డలకే సొంతం...
అమ్మను గూర్చి వ్రాయాలంటే:? ఆషా మాషీ కాదు సుమా
రామాయణం, మహాభారత ఇతిహాసాలు చదవాలి---
ఆత్మను అగ్నిహోత్రంలా కడగాలి---
రాముని పాదాలు నంటాలి.... అప్పుడు నను అమ్మపై కలం పట్టాలి
ఈ మాట...
బాగంటివారిని అడిగాను; ఆయన పాదాలు మొక్కరిల్లి
అమ్మ మాట వినిపిస్తుంది; అమ్మ ప్రేమ కనిపిస్తుంది..
గొప్పకో మెప్పుకో వ్రాస్తానంటే: కుదరదు సుమా..
అలా నేను వ్రాయలేను -- అందుకే మౌనం ఉంటాను - అన్నది కలం
సిగ్గుపడింది కరం.

భావమైన గురుదత్తా
... నీవే ...

--- ఓం ---

సర్వే జనా సుఖినోభవంతు. | జి. యల్. యమ్. ఆర్. పట్నాయక్

ప్రియమిత్రులు సదాశివుని లక్ష్మీనారాయణగారి సందేశం మేరకు తే 21/5/2020
గురువారం కలం స్నేహితుల గ్రూప్‌కు పంపించడమైనది
జి.యల్.యమ్.ఆర్. పట్నాయక్
21/5/20

1)కవిపేరు రఘుపాత్రుని శ్రీనివాసరావు


2) ఊరు:- శ్రీకాకుళం

3) ఫోన్ నెంబరు:- 9491810283

4) కవిత వ్రాసినతేదీ:- 21-5-2020

5) ఇదివరకు ప్రచురింపబడినచో ఆవివరం:-

6) కవితా శీర్షిక:-



**అమ్మ ఇచ్చిన జన్మ**

ఒకరికి భారంగా బతకడానికి కాదు
అమ్మ నవ మాసాలూ మోసి మనల్ని కన్నది
అందరి భారాన్ని మన భారంగా మోయడానికి

ఒకరికి నొప్పి పుట్టించడానికి కాదు
నొప్పులు భరించి అమ్మ మనకు జన్మనిచ్చింది
ప్రతి ఒక్కరి బాధను మన బాధలా భావించేందుకు

ఒకరి నోటికాడ కూడు లాగేసేందుకు కాదు
అమ్మ మనకు గోరుముద్దలు పంచింది
చేతనైతే లేనోడికి నాలుగు మెతుకులు పంచేందుకు

పక్కోడి బతుకులో మృత్యుగీతికలు ఆలపించడానికి కాదు
అమ్మ తన ఒడిలో మనకు జోలపాడింది
అందరి హృదయాల్లో మానవతా సుస్వరాల మీటడానికి

ఎదుటోడి చైతన్యం చిదిమేయడానికి కాదు
అమ్మ మనకు తన వేలితో నడక నేర్పింది
నిస్తేజపు జీవితాల్లో తేజస్సు నింపి పరుగులు పెట్టించేందు

ఒకరి బతుకులో వెలుగు దీపాన్ని ఆర్పేందుకు కాదు
అమ్మ మన బతుకులో జీవన దీపాన్ని వెలిగించింది
మనలోని వెలుగుతో పది జీవితాల్లో వెలుగులు నింపేదందుకు

అపురూపమైన జన్మను పాప పంకిలంగా అపకీర్తిని మూటకట్టుకోడానికి కాదు
అమ్మ పవిత్రమైన మానవజన్మను ప్రేమతో అందించింది
ఉన్నన్నాళ్ళు పవిత్రంగా ఉంటూ కీర్తిని శేషంగా వదిలి వెళ్ళేందుకు

-రఘుపాత్రుని శ్రీనివాసరావు

